

కొల్చారంలో పెద్దమ్మ తల్లి ఆలయ గడప ప్రతిష్ఠాపన మహోత్సవం....

కొల్చారం, నవంబర్ 01(ప్రజా జ్యోతి)

మండల కేంద్రమైన కొల్చారంలో ఆదివారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి ఆలయ గడప ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గడపను ప్రతిష్ఠించారు.

వివరాలు 2లో

సంగారెడ్డి మెదక్

సోమవారం 02 నవంబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:11

ఎదురుగూడెం,మల్లేపల్లి టైర్ల కంపెనీపై చర్యలు ఎక్కడ?



- దుర్వాసనతో గ్రామస్తుల ఉక్కిరిబిక్కిరి..

అధికారుల పర్యవేక్షణ ఏది? - వరుస కథనాలు ప్రచురించినా సమస్యకు శాశ్వత పరిష్కారం లేదా? - ప్రజారోగ్యం కంటే పరిశ్రమలే ముఖ్యమా?

- జిల్లా యంత్రాంగం సమాధానం చెప్పాలి!


ప్రజాజ్యోతి

ఎదురుగూడెం, మల్లేపల్లిలో టైర్ల పరిశ్రమల కలకలం!

- టైర్ పరిశ్రమలకుఅనుమతులు ఉన్నాయా?- కాలుష్య నియంత్రణ నిబంధనలు పాటిస్తున్నారా?- పంట పొలాలు, ప్రజలు, మూగజీవుల ఆరోగ్యంపై ఆందోళన..
- పి.సి.బి అధికారుల తనిఖీలు ఎప్పుడు?





ప్రజా జ్యోతి -- కొండాపూర్

గ్రామస్తుల గోడు అధికారులకు వినిపించడం లేదా? ప్రజలు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నా సమస్యకు పూర్తిస్థాయిలో పరిష్కారం ఎప్పుడు? కొండాపూర్ మండల పరిధిలోని ఎదురుగూడెం-- మల్లేపల్లి గ్రామ శివారులో ఉన్న టైర్ల పరిశ్రమల నుంచి వెలువడుతున్న దుర్వాసనపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సమస్యపై వరుస కథనాలు ప్రచురితమైనా సంబంధిత అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు.

దుర్వాసనతో ప్రజలకు ఇబ్బందులు.. పట్టించుకునేదెవరు?

పరిశ్రమల నుంచి వెలువడుతున్న దుర్వాసనతో గ్రామస్తులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు ప్రశాంతంగా జీవించాల్సిన గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి సమస్యలు తలెత్తితే వాటిని పరిష్కరించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంటుంది. పరిశ్రమల నిర్వహణలో పర్యావరణ నిబంధనలు పాటిస్తున్నారా? కాలుష్య నియంత్రణ పరికరాలు సక్రమంగా పనిచేస్తున్నాయా? రాత్రి వేళల్లో వెలువడుతున్న పొగ, దుర్వాసనపై తనిఖీలు జరుగుతున్నాయా? అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

వివరాలు 2లో

ఎదురుగూడెం,మల్లేపల్లి టైర్ల కంపెనీపై చర్యలు ఎక్కడ?

మొదటిపేజీ తరువాయి

వార్తలు వచ్చినా చర్యలు ఏమైనట్లు?

ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం మీడియా బాధ్యత. సమస్యపై కథనాలు ప్రచురితమైన తర్వాత సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, ప్రజలకు ఇబ్బందులు కలిగించే కాలుష్య మూలాలను గుర్తించి చర్యలు తీసుకోవాలి. కేవలం తనిఖీలతో సరిపెట్టకుండా, కాలుష్య నియంత్రణ చర్యలు అమలవుతున్నాయో లేదో నిరంతరం పర్యవేక్షించాలి.ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన సమస్యపై అధికారుల స్పందన ఏమిటి? పరిశ్రమల నిర్వహణపై తనిఖీలు ఎప్పుడు నిర్వహిస్తారు? నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే చర్యలు తీసుకుంటారా? అనే ప్రశ్నలకు జిల్లా అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

జిల్లా కలెక్టర్, కాలుష్య నియంత్రణ మండలి స్పందించాలి!

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ తక్షణమే ఈ సమస్యపై దృష్టి సారించి సంబంధిత అధికారులతో విచారణ జరిపించాలని గ్రామస్తులు కోరుతున్నారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి సంగారెడ్డి ప్రాంతీయ కార్యాలయ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ పరిశ్రమలను తనిఖీ చేసి, గాలి నాణ్యత, దుర్వాసనకు కారణాలు, కాలుష్య నియంత్రణ పరికరాల పనితీరును పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నారు.పర్యావరణ నిబంధనల ఉల్లంఘనలు నిర్ధారణ అయితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైన సందర్భాల్లో పరిశ్రమల కార్యకలాపాల నిలిపివేతకు సంబంధించిన చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రజలకు స్వచ్ఛమైన గాలి అందడం లేదు.

పరిశ్రమలు అభివృద్ధికి అవసరమే. అయితే వాటి నిర్వహణ వల్ల చుట్టుపక్కల ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడటం కూడా అంతే ముఖ్యం. గ్రామస్తుల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలి.జిల్లా కలెక్టర్ స్పందిస్తారా? కాలుష్య నియంత్రణ మండలి అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తారా? మల్లేపల్లి గ్రామస్తులకు దుర్వాసన సమస్య నుంచి విముక్తి ఎప్పుడు లభిస్తుంది? ఇప్పుడు గ్రామస్తులు, ప్రజలు సమాధానాలు కోరుతున్నారు.

కొల్చారంలో పెద్దమ్మ తల్లి ఆలయ గడప ప్రతిష్ఠాపన మహోత్సవం....

మొదటిపేజీ తరువాయి



ప్రతి ఇంటి నుండి రాగి కలశం లో నీళ్లు, పసుపు, కుంకుమ, పువ్వులు, కొబ్బరికాయలు తెచ్చి స్త్రీలు పెద్ద ఎత్తున భక్తిశ్రద్ధలతో గడప ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

మెదక్ జిల్లాలో నెల రోజుల పాటు పోలీస్ యాక్ట్ అమలు

- ధర్నాలు, రాస్తారోకోలు, ర్యాలీలకు ముందస్తు పోలీస్ అనుమతి తప్పనిసరి

- జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాస రావు,

మెదక్:



జిల్లా శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా నవంబర్ 1 నుంచి 30వ తేదీ వరకు మెదక్ జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్--1861లోని సెక్షన్ 30, 30(ఎ) అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు తెలిపారు.ఈ కాలంలో పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. ప్రజా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చర్యలకు పాల్పడినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లాలో శాంతియుత వాతావరణం కొనసాగేందుకు ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

ఎస్ఐఆర్ ప్రక్రియకు వ్యతిరేకంగా ఢిల్లీ ధర్నాలో కొండాపూర్ కాంగ్రెస్ నేతలు!

రాహుల్ గాంధీ పిలుపుతో రాంలీలా మైదానానికి చేరుకున్న కాంగ్రెస్ శ్రేణులు..

కొండాపూర్ ప్రజా జ్యోతి:

ఎస్ఐఆర్ ప్రక్రియకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పిలుపు మేరకు ఢిల్లీలోని రాంలీలా మైదానంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో కొండాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు ఢిల్లీకి చేరుకుని ధర్నాలో పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పారదర్శకత ఉండాలని, ప్రజాస్వామ్య హక్కులు పరిరక్షించబడాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. ఈ నేపథ్యంలో పార్టీ అధిష్ఠానం పిలుపు మేరకు దేశ రాజధానిలో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి కొండాపూర్ మండల నాయకులు, కార్యకర్తలు హాజరై పార్టీకి తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణే లక్ష్యం: నిర్మలా జగ్గారెడ్డి

ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ వ్యక్తం చేస్తున్న అభ్యంతరాలను ప్రస్తావిస్తూ, ఓటర్ల హక్కుల పరిరక్షణకు ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు.

కాంగ్రెస్ శ్రేణుల ఐక్య పోరాటం: మండల అధ్యక్షుడు మల్లారెడ్డి

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లారెడ్డి మాట్లాడుతూ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పిలుపు మేరకు ఢిల్లీలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో కొండాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం సంతోషకరమన్నారు. ప్రజాస్వామ్య విలువలు, ఓటు హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, నరసింహారెడ్డి, ప్రభుదాస్, నర్సింలు, వెంకటేశం తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



తుపానుపై ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలి..

- రైతులు తమవరి కోతలను వాయిదా వేసుకోవాలన్నారు

- మండలాల్లోనేఅధికారులు అందుబాటులో ఉండాలి.

- అర్నబ్ తుఫాన్ నేపథ్యంలో మెదక్ జిల్లా అధికారులకు,

రైతులకు కలెక్టర్ ప్రతిమాసింగ్ కీలక సూచనలు- కలెక్టర్ ప్రతిమా సింగ్

నవంబర్ 1 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

అర్నబ్ తుపాను ప్రభావంతో వర్షాలు పడుతున్న నేపథ్యంలోరైతులు,అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు రైతులకు ముందస్తు సమాచారం అందిస్తూ పంటల నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.ఆదివారం కలెక్టరేట్ కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేస్తూ కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచనల ప్రకారం తుఫాను ప్రభావంతో జిల్లాలో వర్షాలు పడుతున్న నేపథ్యంలో. అప్రమత్తత కొనసాగించాలని సూచించారు.రైతులను ముందుగానే అప్రమత్తం చేసి పంట రక్షణ చర్యలపై వ్యవసాయ శాఖ అధికారులు సూచనలు అందించాలన్నారు. రైతులు తమ వరి కోతలను వాయిదా వేసుకోవాలన్నారు. పంటలు చేతికి వచ్చిన వరి ధాన్యాన్ని సంరక్షించుకోవాలని వర్షానికి ధాన్యం తడవకుండా టార్పాలిస్తో రక్షించుకోవాలన్నారు.అత్యవసర పరిస్థితుల్లో అధికారులు తక్షణమే స్పందించి ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.



శ్రీమార్కండేయ మహర్షి శివాలయం నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి సహకారం

- 3టన్నుల స్టీల్, 200 బస్తాల సిమెంట్ పంపిణీ

- కృతజ్ఞతలు తెలిపిన మండల పద్మశాలి సంఘశీ

నవంబర్ 1 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి (కౌడిపల్లి):



కౌడిపల్లి గ్రామంలోపద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ మార్కండేయ మహర్షి శివాలయం నిర్మాణానికి నేనున్నా నంటూ తన దాతృత్వాన్ని చాటుకున్న మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి కి పద్మశాలి సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు పిసికే నర్సింలు, జిల్లా యువత అధ్యక్షుడు పోల నవీన్ కుమార్ మాట్లాడుతూ కౌడిపల్లిలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా శ్రీ మార్కండేయ మహర్షి శివాలయం నిర్మాణం పనులు జరుగుతున్నాయి అన్నారు. ఆలయ నిర్మాణం కోసం సహకరించాలని కోరగానే స్థల సేకరణ తనవంతుగా మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి సహకరించారని చెప్పారు. ప్రస్తుతం ఆలయ నిర్మాణం జరుగుతుండగా అడిగిన వెంటనే 3టన్నుల స్టీల్, 200 బస్తాల సిమెంటు పంపిణీ చేసి తన ఉదార స్వభావాన్ని, సేవా గుణాన్ని చాటుకున్నారని కొనియాడారు. కౌడిపల్లి లో ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణం, పోచమ్మ దేవి, ఎల్లమ్మ దేవి ఆలయాన్ని నిర్మించారని తెలిపారు. దీంతోపాటు పెద్ద చెరువుపై శ్రీకట్టమైసమ్మ దేవి, గంగమ్మ తల్లి దేవాలయం, కౌడిపల్లి శివారులో అడవి ప్రాంతంలో బట్టెమ్మ దేవి ఆలయం, కౌడిపల్లి పల్లె గడ్డలో శివాలయాన్ని సొంత ఖర్చులతో నిర్మిస్తున్నారని తెలిపారు. పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి సైతం సహాయ సహకారాలు అందిస్తున్నారని, దీంతోపాటు శ్రీ మార్కండేయ మహర్షి శివాలయం నిర్మాణానికి తన వంతుగా సహాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారని చెప్పారు. ఆలయ నిర్మాణంలో అపర భగీరథుడుగా పేరు తెచ్చుకున్నాడని కొనియాడారు. ఈ సందర్భంగా పద్మశాలీలు మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి కి రుణపడి ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు పద్మ దుర్గయ్య, కోమటి సాలెశ్రీనివాస్,పద్మసత్యనారాయణ, మంత్రి కృష్ణ, మంత్రి ఆంజనేయులు, సంభారపు తిరుమలేష్, పొన్న వెంకటేశం, ఆర్ఎంపి రవి, ఆర్.ఎం.పి శ్రీనివాస్, నరేందర్, పద్మ వీరేష్, పద్మ మహేందర్, పోల పురుషోత్తం, మంత్రి గంగారం, పోల లక్ష్మణ్, పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

పిల్లుట్లలో ఆడబిడ్డలకు 'మహాలక్ష్మి కానుక'

- ఎన్నికల హామీని నెరవేర్చిన హంసనపల్లి చంద్రశేఖర్ రెడ్డి.. ఒక్కొక్కరికి రూ.2,500 పంపిణీ,,

శివ్వంపేట, ప్రజాజ్యోతి నవంబర్ 01:

మెదక్ జిల్లా శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామంలో సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు హంసనపల్లి చంద్రశేఖర్ రెడ్డి (రాఘవరెడ్డి కుమారుడు) గ్రామంలో జన్మించిన ఆడబిడ్డలకు ఒక్కొక్కరికి రూ. 2,500 చొప్పున 'మహాలక్ష్మి కానుక' అందజేశారు. ఈ సందర్భంగా నలుగురు లబ్ధిదారులకు మొత్తం రూ. 10 వేల నగదును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుర్ర మురళీ గౌడ్,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు రాఘవరెడ్డి,వార్డు సభ్యులు,వివిధ పార్టీల నాయకులు,గ్రామ పెద్దలు,యువకులు పాల్గొన్నారు.ఆడబిడ్డల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అందించిన ఈ కానుక పట్ల లబ్ధిదారుల కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.



ఘనంగా ఉజ్జయిని జగద్గురువులకు లక్ష బిల్వార్చన వీరశైవ లింగాయత్ జిల్లా సమాజం పెద్ద ఎత్తున హాజరు

జహీరాబాద్, నవంబర్ 01(ప్రజా జ్యోతి న్యూస్)

కర్ణాటక, మధ్యప్రదేశ్‌లోని సద్గురు సింహాసన మహా సంస్థాన పీఠాధిపతులు, శ్రీమద్ ఉజ్జయిని సద్గురు పీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ 1008 జగద్గురు సిద్ధలింగ రాజదేశి కేంద్ర శివాచార్య భగవత్పాద మహాస్వాముల వారికి లక్ష బిల్వార్చన మహోత్సవాన్ని ఆదివారం జహీరాబాద్‌లో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం నాయకులు, పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షుడు ఇప నర్సింలు మాట్లాడుతూ జగద్గురువుల దివ్య ఆశీస్సులు పొందే పవిత్ర కార్యక్రమంలో సమాజ బంధువు లందరూ భాగస్వాములు కావడం సంతోషకర మన్నారు. జగద్గురువుల ఆశీస్సులు అందరూ పొందాలని ఆకాంక్షించారు. భక్తుల సమక్షంలో లక్ష బిల్వార్చన కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగింది.





మెదక్ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి

- గ్రామం యూనిట్గా కరువు అంచనా వేయాలి - ఎకరాకు 50,000 నష్ట పరిహారం చెల్లించాలి

- నవంబర్ 5 నుండి 8 వరకు జిల్లా వ్యాప్తంగా పర్యటనలు

- నవంబర్ 9,10 తేదీల్లో జిల్లా వ్యాప్తంగా తహసీల్దార్ కార్యాలయాల ముందు ధర్నాలు

- ధాన్యం సేకరణలో అక్రమాలకు పాల్పడుతున్నా రైస్ మిలర్స్ పై చర్యలు తీసుకోవాలి

- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యం అడివయ్య

నవంబర్ 1 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి:

సిపిఎం మెదక్ జిల్లా కమిటీ సమావేశం ఆదివారం కేవల్ కిషన్ భవన్ లో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె మల్లేష్ అధ్యక్షతన జరిగింది.సమావేశానికి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యం అడివయ్య హాజరై మాట్లాడుతూ... రాష్ట్రంలో కరువు తీవ్రంగా ఉందని అన్నారు.ఎలినినో ప్రభావం వలన వర్షాలు పడక పంటలు ఎండిపోయినయని అన్నారు.కరువు నివారణ చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం విఫలం చెందిందని అన్నారు. కరువు నివారణ కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజి ప్రకటించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్ తీవ్రమైన సంక్షోభం ఎదురుకుంటుందని అన్నారు.మెదక్ జిల్లాలో 21 మండలాలు ఉంటే ఒక్క మనోహరబాద్ మండలాన్ని మాత్రమే కరువుమండలంగా ప్రకటించారాని అన్నారు. మిగతా మండలాల్లో పంటలు ఎండిపోయి రైతులు అప్పుల పాలవుతున్నారని అన్నారు.ఎకరానికి పంట నష్టం 50000 చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో కరువు నివారణ కోసం 10,000 కోట్ల ప్రత్యేక ప్యాకేజి కేటాయించాలని డిమాండ్ చేశారు.జిల్లాలో తాగు నీటి కొరత ఏర్పడే అవకాశం ఉందని, త్రాగు నీటి సరఫరా కోసం ప్రత్యేమ్నాయ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.జిల్లాలో రైతులు వేసిన పంటల వివరాలను ప్రకటించి, ఎన్ని ఎకరాల్లో పంటలు ఎండిపోయినయో వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు ప్రకటించాలని డిమాండ్ చేశారు. గ్రామం యూనిట్గా పంట నష్టాన్ని లెక్కించాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ ఎండిపోయిన రైతుల పంటలను పరిశీలన చేయాలని డిమాండ్ చేశారు.జిల్లా అధికారులు ఎండిన పంటలను నిర్ధిష్టంగా అంచనా వేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని డిమాండ్ చేశారు.జిల్లా వ్యాప్తంగా నవంబర్ 5 నుండి 8 వరకు గ్రామాల్లో కరువు పర్యటనలు చేస్తున్నామని, నవంబర్ 9,10 తేదీల్లో తహసీల్దార్ కార్యాలయల ముందు ధర్నాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలో రైతుల నుండి సేకరించిన ధాన్యన్ని పక్కదారి పట్టించి సీఎంఆర్ అప్పగించని రైస్ మిల్లర్స్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సీఎంఆర్ కోసం సేకరించిన ధాన్యంలో 3029 టన్నుల బియ్యం తక్కువగా ఉన్నాయని గుర్తించిన అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జిల్లాలో 14 రైస్ మిల్లులపై కేసులు నమోదు చేసి అధికారులు చేతులు దులుకుంటున్నారని అన్నారు. జిల్లాలో రైస్ మిల్లులో జరుగుతున్న అక్రమాలపై సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కె నర్సమ్మ, కె మల్లేశం, బిబస్వరాజు,బాలమణి తదితరులు పాల్గొన్నారు.



ఫుడ్ ఫాయిజన్ జరిగిన రెస్టారెంట్ పై చర్యలు తీసుకోవాలి

- జిల్లాలో ఉన్న అన్ని హోటల్స్,రెస్టారెంట్లను తనికి చేయాలి,

- సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా అధికారులకు వినతిపత్రం

నవంబర్ 1 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి(నర్సాపూర్) :

నర్సాపూర్ పట్టణంలో కొత్తగా ప్రారంభం అయిన వన్ ప్యాలెస్ రెస్టారెంట్ లో ఫుడ్ ఫాయిజన్ కు కారణమైన వారి పై చర్యలు తీసుకోవాలని , జిల్లా లో ఉన్న ప్రతి హోటల్ , రెస్టారెంట్ లను ప్రభుత్వం తనిఖీలు నిర్వహించాలని సిపీయం పార్టీ మెదక్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా రెవెన్యూ అధికారి అంబదాస్ రాజేష్ కు, ఫుడ్ ఇన్స్పెక్టర్ ఫ్లదీప్ కుమార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి కె నర్సమ్మ మాట్లాడుతూ, నర్సాపూర్ పట్టణ కేంద్రం లో ఏర్పాటైన వన్ ప్యాలెస్ ఫుడ్ తిని 36 మంది అస్వస్థత కు గురి కావడం ,సాయి అనే యువకుడు చనిపోయాడనే విషయం తెలిసిందే.కొత్తగా ఏర్పాటు అయ్యే హోటల్స్,కానీ రెస్టారెంట్లు కానీ ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకుంటున్నారా,లేదా అనేది ప్రశ్నార్థకంగా ఉందన్నారు.హోటల్స్, రెస్టారెంట్లకు ప్రజలు తమ ఆకలి బాధను తీర్చుకోవడానికి వస్తారని ఆమె అన్నారు.ప్రజలు కడుపు ఆకలి బాధ తీర్చుకోవడానికి వస్తె రెస్టారెంట్లు,హోటల్స్ ఫుడ్ తిని ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వీరు తయారు చేసే ఆహారం అధికంగా రుచి గా ఉండడం కోసం హోటళ్ల ,రెస్టారెంట్ల నిర్వాహకులు అధిక మసాలలు,రసాయనాలు,కారం ఎక్కువ మోతాదులలో వాడడం వల్ల ఫుడ్ తిన్న వారు కడుపు నొప్పి ,ఇతర సమస్యల వలన ఆసుపత్రులపాలవుతున్నారని అన్నారు.జిల్లాలో ఏదో ఒక చోట రోజు ఇలాంటి ఘటనలు జరుగుతున్న సంబంధిత అధికారులు ఎందుకు స్పందించడం లేదని ఆమె ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఫుడ్ నిర్వాహకులు తమ లాభాల కోసం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని,పరిశుభ్రత పాటించ డం లేదని మండిపడ్డారు.నిన్న ఫుడ్ ఫాయిజన్ తో ఒకరు మృతిచెందితే,ఈరోజు అదే మండలంలో ఇడ్లీలో పురుగు రావడం అనేది హోటల్స్ ,రెస్టారెంట్ల నిర్వాహకుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు.హోటళ్ల పరిశుభ్రత, వంట చేసే గదులలో పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించ వలసిన అవసరం ఉందన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి జిల్లాలోని ఫుడ్ నిర్వహణ కేంద్రాలైన హోటల్స్, రెస్టారెంట్ల ను రెగ్యులర్ గా తనిఖీలు నిర్వహించాలని, ఫుడ్ ఫాయిజన్ కు కారణమైన వారి పై చర్యలు తీసుకోవాలని,చనిపోయిన యువకుని కుటుంబాన్ని ప్రభుత్వం, రెస్టారెంట్ యాజమాన్యం ఆదుకోవాలని సిపిఎం పార్టీ మెదక్ జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు ఆమె తెలిపారు.మళ్ళీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె మల్లేశం, పార్టీ సభ్యులు యాదగిరి, షౌకత్ పాల్గొన్నారు.



సదాశివపేటలో యువకుడి దారుణ హత్య కత్తితో దాడి.. తీవ్ర గాయాలతో అప్సర్ మృతి

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోని 6వ వార్డులో ఇద్దరు యువకుల మధ్య తలెత్తిన వివాదం హత్యకు దారితీసింది. మహేష్ అనే యువకుడు కత్తితో దాడి చేయడంతో అప్సర్ తీవ్రంగా గాయపడి మృతి చెందినట్లు సమాచారం.వివరాల్లోకి వెళితే.. మహేష్ సోదరిని గతంలో అప్సర్ ప్రేమించి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంపై మహేష్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైనట్లు సమాచారం. అనంతరం అప్సర్ ఆమెను విడిచిపెట్టినట్లు తెలిసింది. ఈ క్రమంలో అప్సర్ వేధింపులకు గురిచేస్తున్నాడనే ఆరోపణలతో ఇద్దరి మధ్య కొంతకాలంగా వివాదం కొనసాగుతున్నట్లు సమాచారం.ఈ నేపథ్యంలో తాజాగా ఇద్దరి మధ్య మరోసారి వివాదం చోటుచేసుకోగా, మహేష్ కత్తితో అప్సర్‌పై దాడి చేసినట్లు తెలుస్తోంది. తీవ్ర గాయాలపాలైన అప్సర్ మృతి చెందినట్లు సమాచారం.

పోలీసుల దర్యాప్తులో పూర్తి వివరాలు

ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం. హత్యకు దారితీసిన అసలు కారణాలు, ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల విచారణలో వెల్లడికావాల్సి ఉంది. ఘటనపై అధికారికంగా నిర్ధారితమైన వివరాలు తెలియాల్సి ఉంది.





హాల్గోల్ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ కు స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ గా ఎంపిక – హర్షతిరేకల మధ్య అభినందన సభ



జహీరాబాద్ అక్టోబర్ 31(ప్రజా జ్యోతి న్యూస్)

జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని అల్గోల్ గ్రామంలో ఉన్న (ఏ+వీ=జు×యూ) తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ కి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ గా ఎంపిక కావడంతో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థ లు, సిబ్బంది ఆధ్వర్యంలో ఆనందోత్సవాల మధ్య అభినందన సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్ హాజరై పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హాల్గోల్ లోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా ఎంపిక కావడం జహీరాబాద్ నియోజకవర్గానికి గర్వ కారణమని పేర్కొన్నారు. ఈ గుర్తింపుకు సహాయ సహకారాలు అందించిన (టిజియం ఆర్ ఇఐఎస్) చైర్మన్ ఫహీం ఖురేషి, మైనార్టీ మంత్రి అజారుద్దీన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ గుర్తింపుకు పాఠశాలలో అందిస్తున్న నాణ్యమైన విద్య బోధన, ఉపాధ్యాయు ల కృషికి, అంకితభావనికి నిదర్శనం అన్నారు. విద్యారంగంలో ఇలాంటి గుర్తింపులు మరిన్ని విద్యాసంస్థలకు స్ఫూర్తి నిస్తాయిని విద్యార్థులకు మెరుగైన విద్య అవకాశాలు కల్పించడంతోపాటు వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయని తెలిపారు. మైనార్టీ విద్యార్థుల అభివృద్ధికి ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్విని యోగం చేసుకుంటూ పాఠశాల మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి కృషిచేసిన ప్రతి ఒక్కరిని అభినందించారు. అలాగే విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఈ పాఠశాలలో ఉపాధ్యాయు లు బోధించిన పాఠాలను శ్రద్ధగా వింటూ,ఉపాధ్యాయు లు సూచనలు పాటిస్తూ భవిష్యత్తులో మంచి మంచి స్థానాలలో ఉండాలని తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శిరీష సురేందర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయు లు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.



కేటీఆర్‌కు తిరుమల శ్రీవారి పవిత్ర ప్రసాదం అందజేసిన గుంతపల్లి సర్పంచ్ అనంత్ రెడ్డి..

- బి.ఆర్.ఎస్. వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల

- ఎమ్మెల్యే కేటీఆర్‌తో మర్యాదపూర్వక భేటీ..

ప్రజా జ్యోతి -- కొండాపూర్:

బి.ఆర్.ఎస్. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)ను గుంతపల్లి గ్రామ సర్పంచ్ పడమటి అనంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ నివాసానికి వెళ్లిన అనంత్ రెడ్డి, తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామివారి పవిత్ర ప్రసాదాన్ని ఆయనకు అందజేశారు.తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి దర్శనం అనంతరం తీసుకువచ్చిన పవిత్ర ప్రసాదాన్ని కేటీఆర్‌కు అందించడం ఈ భేటీలో ప్రత్యేకతను సంతరించుకుంది. కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రసాదాన్ని అందజేశారు.ఈ సందర్భంగా గుంతపల్లి సర్పంచ్ పడమటి అనంత్ రెడ్డి కేటీఆర్‌ను కలవడం, స్వామివారి ప్రసాదాన్ని అందించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రజా ప్రతినిధుల మధ్య మర్యాదపూర్వక భేటీలు, ఆధ్యాత్మిక సంప్రదాయాలకు సంబంధించిన కార్యక్రమాలు సత్సంబంధాలను మరింత బలోపేతం చేస్తాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.



నీటిని కాపాడండి – భూమిని రక్షించండి

- భవితరాల భవిష్యత్తుకు నీటి సంరక్షణే కీలకం- ఆదర్శ్ నగర్ వెల్ఫేర్ సొసైటీ,

యోగా సమితి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ

- నీటి పొదుపుతో పాటు విద్యుత్ ఆదాపై ప్రజలకు పలు సూచనలు చేసిన మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్

జహీరాబాద్ నవంబర్ 01(ప్రజా జ్యోతి న్యూస్)

నీటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, ప్రకృతి వనరులను కాపాడుకోవడం ద్వారానే భవితరాలకు సురక్షితమైన భవిష్యత్తును అందించగల మని జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్ అన్నారు. జహీరాబాద్ పట్టణం లోని ఒకటవ వార్డులో ఆదర్శ్ నగర్ వెల్ఫేర్ సొసైటీ మరియు యోగాసమితి సంయుక్త ఆధ్వర్యంలో నీటిని కాపాడండి – భూమిని రక్షించండి" అనే నినాదంతో ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ హాజరై ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీటి సంరక్షణ, విద్యుత్ పొదుపు, పర్యావరణ పరిరక్షణ ఆవశక్యతపై ప్రజలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్ మాట్లాడుతూ, నీరు లేనిదే జీవం లేదని, మానవ మనుగడతో పాటు వ్యవసాయం, పర్యావరణ సమతుల్యతకు నీరు అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రస్తుతం అనేక ప్రాంతాల్లో భూగర్భ జలాలు తగ్గిపోతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ నీటి విలువను గుర్తించి పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. ఇంట్లో నీటి కుళాయిలను అవసరం లేనప్పుడు మూసివేయడం, నీటి లీకేజీలను వెంటనే అరికట్టడం, వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించే చర్యలు చేపట్టడం వంటి అలవాట్లను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే విద్యుత్ ఆదా కూడా పర్యావరణ పరిరక్షణలో ముఖ్యమైన భాగం అని తెలిపారు. అవసరం లేని సమయంలో లైట్లు, ఫ్యాన్లు, ఇతర విద్యుత్ పరికరాలను ఆపివేయాలని,విద్యుత్ ను వృధా చేయకుండా బాధ్యత యుతంగా వినియోగించా లని సూచించారు. చిన్న చిన్న పొదుపు చర్యలే సమాజంలో పెద్ద మార్పుకు దారి తీస్తాయని పేర్కొన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, మొక్కలు నాటడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, చెట్లను సంరక్షించడం వంటి కార్యక్రమాల్లో







ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడికి కూడా సమాన బాధ్యత ఉందని స్పష్టం చేశారు.ప్రత్యేకించి యువత,మహిళలు విద్యార్థులు నీటి సంరక్షణపై కుటుంబ సభ్యు లకు, చుట్టుప్రక్కల ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. లి నేటి తరంలో నీటి పొదుపుపై చైతన్యం పెంపొందిస్తే రేపటి తరాలకు నీటి కొరత లేని సమాజాన్ని అందించగల మని అన్నారు. ఆదర్శనగర్ వెల్ఫేర్ సొసైటీ, యోగ సమితి చేపట్టిన ఈ అవగాహన కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఇలాంటి సామాజిక చైతన్య కార్యక్రమాలకు మున్సి పాలిటీ తరఫున ఎల్లప్పుడూ సహకారం ఉంటుందని తెలిపారు. ఈ ర్యాలీ ద్వారా నీటి సంరక్షణ, విద్యుత్ పొదుపు, పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ సామాజిక బాధ్యతను చాటారు. పట్టణ అభివృద్ధి తో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి ప్రభాకర్, ఏఈ వెంకటేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ శిరీష సురేందర్ రెడ్డి, కౌన్సిలర్లు రంగ అరుణ్, జహంగీర్ ఆదర్శనగర్ వెల్ఫేర్ సొసైటీ మరియు యోగాసమితి సభ్యులు, వార్డు ప్రజలు ప్రజా ప్రతినిధులు మొదలగు వారు పాల్గొన్నారు.

అకాల వర్షంతో అన్నదాత ఆగం....

– తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించిన....

– నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి.....

కొల్చారం, నవంబర్ 01(ప్రజా జ్యోతి)

కొల్చారం మండలంలో శనివారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి ఆగమైతున్న అన్నదాతలు.... మొన్నటి వరకు రైతుల పొలాలు నీరు లేక పంట ఎండిపోయి అన్నదాతలు అలమటిస్తుంటే... ఇప్పుడు మరోవైపు అకాల వర్షంతో అన్నదాతలు ఆగమవుతున్నారు. మండల కేంద్రమైన కొల్చారంతోపాటు వరిగుంతం, చిన్న ఘనాపూర్ వివిధ గ్రామాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తడిసిన వరి ధాన్యాన్ని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి ఆదివారం పరిశీలించారు. భారీ వర్షాల కారణంగా కొల్చారం మండలంతో పాటు వివిధ మండలాల్లో వరి ధాన్యాన్ని పండించిన రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాలతో రైతులకు తీరని నష్టం జరిగిన రైతులకు, ఇప్పటికే సాగు ఖర్చులు పెరిగి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు ఎంతో కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని కోసి కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చారు. శనివారం సాయంత్రం కురిసిన భారీ వర్షాలకు కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్యం తడిసి ముద్దవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో నష్టాన్ని అంచనా వేయాలని, రైతుల కష్టాలను ప్రభుత్వం గుర్తించి, ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. సంబంధిత అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి, తడిసిన ధాన్యాన్ని పరిశీలించి, రైతులకు జరిగిన నష్టాన్ని అంచనా వేయాలని సూచించారు.బోనస్‌తో పాటు నష్టపరిహారం చెల్లించాలిరైతుల వద్ద ఉన్న వరి ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయడంతో పాటు, రైతులకు రావాల్సిన బోనస్‌ను అందించి, వర్షాల వల్ల జరిగిన నష్టానికి తగిన పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రతి ధాన్యపు గింజకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రైతులకు న్యాయం చేయకపోతే రోడ్లపై ధర్నా తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాంపల్లి గౌరీ శంకర్, మండల యువత విభాగం అధ్యక్షుడు కోనాపూర్ సంతోష్ రావు, కొల్చారం ఉపసర్పంచ్ కోరంపల్లి రాణి గోపి, మాజీ సర్పంచ్ కరెంట్ రాజా గౌడ్, మాజీ జెడ్పీటీసీ మేఘమాల సంతోష్, సొసైటీ చైర్మన్ మనోహర్, నంగునూరి గౌరీ శంకర్, చిన్న రాములు, కృష్ణ, అంజనిపుత్ర, నేరెళ్ల సత్యనారాయణ, వనమాల రాణి, శ్రీధర్, చింతల కృష్ణ, సాతల్లి షేకులు, పాండ్ర వెంకటేశం, అప్పాజీపల్లి ధనరాజ్, సాయిని సిద్ధిరాములు, రాజేష్, చౌరి గారి, సీతారాం తండా సర్పంచ్ కమ్లి మోహన్ సింగ్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ నాయక్ , భాస్కర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.





సిద్దేశ్వరాలయంలో ఉజ్జయిని జగద్గురు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

- రథోత్సవం, రుద్రాభిషేకం.. భక్తులకు జగద్గురు ఆశీర్వచనాలు



జహీరాబాద్, నవంబర్ 01(ప్రజా జ్యోతి న్యూస్)

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని సిద్దేశ్వరా లయంలో జంగమ సమాజం ఆధ్వర్యంలో నిర్వహించిన లక్ష బిల్వార్చన,అయ్యాచార దీక్షల మహోత్సవాలు ఆదివారం వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. రాచన్న స్వామి ఆలయం నుంచి రథోత్సవం మహోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం ఉజ్జయిని జగద్గురు రథోత్సవ ఊరేగింపు రాచన్న స్వామి ఆలయం నుంచి సిద్దేశ్వర ఆలయం వరకు కొనసాగింది. భక్తుల ఆధ్యాత్మిక ఉత్సాహం మధ్య రథోత్సవం నిర్వహించారు. అనంతరం సిద్దేశ్వరాలయం ఉజ్జయిని జగద్గురు ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు



చేపట్టారు.

వేదమంత్రోచ్ఛరణల మధ్య పూజలు

ఆలయంలో స్వామివారికి రుద్రాభిషేకం, పాదపూజ కార్యక్రమాలను వేదమంత్రోచ్ఛ రణల మధ్య సంప్రదాయబద్ధంగా నిర్వ హించారు. శివనామ స్మరణతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. జంగమ సమాజ ప్రతి నిధులు, భక్తులు పూజల్లో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులయ్యారు.

భక్తులకు జగద్గురు ప్రవచనాలు

ఈ సందర్భంగా ఉజ్జయిని పీఠాధిపతి భక్తులను ఉద్దేశించి ఆధ్యాత్మిక ప్రవచనాలతో పాటు ఆశీర్వాచనం అందించారు. ధార్మిక కార్యక్రమాల ప్రాముఖ్యతను వివరిస్తూ భక్తులకు ఆధ్యాత్మిక సందేశాన్ని అందించారు. అయ్యాచార దీక్షలు స్వీకరించిన వారికి ఆశీర్వచనాలు అందజేశారు. వివిధ మఠాలకు చెందిన పీఠాధిపతులు సోమలింగ శివాచార్య, వీరేశ్వర శివాచార్య, శివయోగి శివాచార్య, వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్, రాచయ్య స్వామి, సిద్ధయ్య స్వామి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



. భక్తులకు అన్నప్రసాద వితరణ

మహోత్సవాల ముగింపు సందర్భంగా ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేపట్టారు.జంగమ సమాజ ప్రతినిధులు,తాలూకా అధ్యక్షులు మల్చల్మా శ్రీనివాస్ స్వామి, పట్టణ అధ్యక్షులు మఠం శివ కుమార్, చంద్ర శేఖర్, బస్వరాజ్, శరణయ్య, ఉమాపతి, సంగమేశ్వర్ స్వామి, రాజకుమార్, రాజు(బిఎస్ఎన్ఎల్), బస్వరాజ్, చెన్నయ్య స్వామి, మల్లికార్జున్ స్వామి, శివకుమార్, శశిధర్ స్వామి, నరేష్ స్వామి, మహారుద్రయ్య స్వామి అయ్యాచార దీక్షలు స్వీకరించిన భక్తులు, వివిధ ప్రాంతాలు కర్ణాటక లోని హుమ్నాబాద్, బీదర్, కల్బుర్గి, చించోళితో పాటు హైదరాబాద్, సంగారెడ్డి, సదాశివపేట, వికారాబాద్, తాండూర్,నారాయణ ఖేడ్, అందోల్ – జోగిపేట నుంచి వచ్చిన శివభక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయ వంతం చేశారు.

మల్కాపూర్ అసైన్డ్ భూములపై ప్రభుత్వ కన్ను!

- పరిశ్రమల పేరుతో పేదల భూములకు ఎసరు..- వ్యవసాయం చేస్తున్న కొందరు రైతుల ఖాతాలోకి డబ్బులు రాలే..

- పట్టా సర్టిఫికెట్, పాస్ పుస్తకం లేని వాళ్లకు డబ్బులు ఎలా వచ్చాయి?- మునిదేవుని పల్లి గ్రామస్తులు డిమాండ్!-

“గుంట భూమి కూడా ఇచ్చేది లేదు.. - మా బతుకుదెరువును లాక్కోవద్దు!”- మల్కాపూర్ రైతుల తేల్చిచెప్పిన మాట..

కొండాపూర్ ప్రజా జ్యోతి

తాతల కాలం నుంచి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న అసైన్డ్ భూములపై ప్రభుత్వ కన్ను పడిందా? పరిశ్రమల ఏర్పాటు పేరుతో పేద రైతుల భూములను సేకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయు .కొండాపూర్ మండల పరిధిలో వరుసగా చోటుచేసుకుంటున్న పరిణామాలు రైతుల్లో ఆందోళన రేకెత్తిస్తున్నాయి.

ఒకవైపు మునిదేవునిపల్లి అసైన్డ్ భూమి కాళీ.

నెక్స్ట్ టార్గెట్ మల్కాపురేనా?

కొండాపూర్ మండలంలోని మునిదేవునిపల్లి గ్రామంలో సర్వే నంబర్ 92లోని అసైన్డ్ భూముల విషయంలో పరిశ్రమల పేరుతో రైతులకు నోటీసులు జారీ చేసి న్యాయం జరగాల్సిన రైతులకు పూర్తి న్యాయం జరగకముందే. తాజాగా మల్కాపూర్ గ్రామంలోని సర్వే నంబర్ 481లోని ప్రభుత్వ భూమిని పరిశ్రమకు కేటాయించే అంశం తెరపైకి రావడం చర్చనీయాంశంగా మారిందని ఆరోపణలు వస్తున్నాయి. భూముల అంశంపై రైతులతో సమావేశం ఏర్పాటు చేసిన రెవెన్యూ అధికారులకు మల్కాపూర్ రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురైనట్లు సమాచారం. తమ జీవనాధారమైన భూములను ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకోబోమని రైతులు స్పష్టం చేయడంతో అధికారులు వెనుదిరిగినట్లు తెలిసింది.

పేదల భూములే లక్ష్యమా?

ప్రభుత్వ అసైన్డ్ భూముల్లో పంటలు పండించుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్న పేద రైతులు ఇప్పుడు తమ భూములు కోల్పోతామనే ఆందోళనలో ఉన్నారు. తరతరాలుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తమకు భూమి తప్ప మరో ఆధారం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పరిశ్రమల ఏర్పాటు, అభివృద్ధి పేరుతో భూములను తీసుకునే ముందు రైతుల జీవనాధారాన్ని, వారి హక్కులను పరిగణనలోకి తీసుకోవాలని వారు కోరుతున్నారు. భూముల సేకరణకు సంబంధించి చట్టపరమైన నిబంధనలు పాటిస్తూ, ప్రభావిత రైతులకు న్యాయం చేసిన తర్వాతే ముందడుగు వేయాలని డిమాండ్ చేస్తున్నారు.

గుంట భూమి కూడా ఇచ్చేది లేదు!

మల్కాపూర్ రైతుల స్పష్టమైన హెచ్చరిక ఇదే మా తాతల కాలం నుంచి ఈ భూములను నమ్ముకొని బతుకుతున్నాం. వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నాం. ఇప్పుడు పరిశ్రమల పేరుతో మా భూములు తీసుకుంటే మేము ఎలా బతకాలి? మాకు ఉన్న జీవనాధారాన్ని లాక్కుంటే మా కుటుంబాల పరిస్థితి ఏమిటి? మా బతుకుదెరువైన భూముల్లో ఒక్క గుంట కూడా ఇచ్చేది లేదు” అని రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.

ముని దేవుని పల్లి 92 సర్వే నెంబర్లు ఉన్నా రైతులకు న్యాయం ఇంకెప్పుడు?



ఒకవైపు పరిశ్రమల ఏర్పాటు ద్వారా అభివృద్ధి సాధించాలనే లక్ష్యం.. మరోవైపు భూములనే నమ్ముకొని జీవిస్తున్న పేద రైతుల భవిష్యత్తు. ఈ రెండింటి మధ్య రైతులకు అన్యాయం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.మల్కాపూర్ సర్వే నంబర్ 481 భూముల విషయంలో ప్రభుత్వం తీసుకోబోయే నిర్ణయం ఏమిటి? రైతుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటుందా? భూముల సేకరణ జరిగితే ప్రభావిత రైతులకు ఎలాంటి న్యాయం చేస్తుంది? అనే ప్రశ్నలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి.రైతుల ఆందోళనలను ప్రభుత్వం, ఉన్నతాధికారులు పరిగణనలోకి తీసుకొని భూముల హక్కులు, అసైన్డ్ భూములకు వర్తించే చట్టాలు, రైతుల జీవనాధారంపై స్పష్టత ఇవ్వాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ప్రజాజ్యోతి

సోమవారం 02 నవంబర్ 2026



కొండాపూర్ మండలంలో అకాల వర్షాలకు నేలపాలైన వరి పంట!



- అన్నదాతకు కన్నీళ్లే మిగిలాయి..

- పంట నష్టంపై వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యం ఎందుకు?

- క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధిత రైతులకు న్యాయం చేయాలి...

- అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు తక్షణ పరిహారం అందించాలి

కొండాపూర్ ప్రజా జ్యోతి:

అకాల వర్షాలు అన్నదాతను ఆగమాగం చేస్తున్నాయి. ఆరుగాలం కష్టపడి, పెట్టుబడులు పెట్టి, పంట చేతికి వచ్చే సమయంలో కురిసిన వర్షాలు రైతుల ఆశలపై నీళ్లు చల్లాయి. కొండాపూర్ మండల పరిధిలోని మన్సానిపల్లి గ్రామంతో పాటు వివిధ గ్రామాల్లో అకాల వర్షాలకు వరి పంట నేలపాలవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట దిగుబడిపై ఆశలు పెట్టుకున్న రైతులకు ప్రకృతి వైపరీత్యం తీవ్ర నష్టాన్ని మిగిల్చింది.

నేలకొరిగిన పంట.. దిక్కుతోచని స్థితిలో రైతులు!

రాత్రింబవళ్లు కష్టపడి పంటను సాగు చేసి, ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు, కూలీల ఖర్చుల కోసం అప్పులు చేసి పెట్టుబడులు పెట్టిన రైతులకు అకాల వర్షాలు తీవ్ర నష్టాన్ని కలిగించాయి. చేతికి అందాల్సిన వరి పంట నేలకొరగడంతో దిగుబడి తగ్గిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే సాగు ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న రైతులకు ఈ పంట నష్టం మరింత భారంగా మారింది.

వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించరా?

అకాల వర్షాలతో పంటలు దెబ్బతిన్నప్పటికీ, సంబంధిత వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేయాలని రైతులు కోరుతున్నారు. ఏయే గ్రామాల్లో ఎంత విస్తీర్ణంలో పంట దెబ్బతిన్నది? ఎంతమంది రైతులు నష్టపోయారు? నష్టం తీవ్రత ఎంత? అనే వివరాలను అధికారులు సేకరించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించాల్సిన అవసరం ఉంది.

రైతుల కష్టాలు అధికారులకు కనిపించడం లేదా?

పంట నష్టంపై అధికారులు తక్షణమే స్పందించి పొలాలను పరిశీలించాలని రైతులు కోరుతున్నారు. రైతులకు భరోసా కల్పించాల్సిన వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను గుర్తించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రభుత్వం తక్షణమే స్పందించాలి

అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి, నిబంధనల ప్రకారం నష్టపరిహారం అందించాలని బాధిత రైతులు డిమాండ్ చేస్తున్నారు. పంట నష్టాన్ని ఆలస్యం చేయకుండా అంచనా వేసి, అర్హులైన రైతులకు పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.రైతు పండించిన పంట నేలపాలైతే ఆ కుటుంబం మొత్తం ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయే పరిస్థితి ఏర్పడుతుంది. అందువల్ల ప్రభుత్వం, వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే స్పందించి పంట నష్టంపై సమగ్ర సర్వే నిర్వహించి, బాధిత రైతులకు న్యాయం చేయాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారా? నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందా? అన్నదాతకు న్యాయం జరిగే వరకు రైతుల సమస్యపై సంబంధిత అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



ప్రజాజ్యోతి

సోమవారం 02 నవంబర్ 2026

ఓటు చోరీకి వ్యతిరేకంగా ఢిల్లీలో కాంగ్రెస్ సమరభేరి

- ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు పవిత్రత కోసం దేశవ్యాప్త పోరాటం

- కేంద్ర ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

ప్రధాన ఎన్నికల కమిషనర్ బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

- నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి









కల్హేర్, నవంబర్ 1, ప్రజాజ్యోతి:

ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ విలువల సంరక్షణ, ప్రతి పౌరుడి ఓటు హక్కు పవిత్రతను కాపాడటమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ మరోసారి పోరాట బాట పట్టింది. ఎన్నికల వ్యవస్థలో పారదర్శకతను పెంపొందించాలని, ఓటు హక్కుకు ఎలాంటి విఘాతం కలగకుండా చూడాలని డిమాండ్ చేస్తూ ఏఐసీసీ (అఖిల భారత కాంగ్రెస్ కమిటీ) పిలుపు మేరకు ఆదివారం దేశ రాజధాని ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి, ఎన్నికల సంఘం తీరుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఉద్యమానికి సంఘీభావం తెలిపారు.ఈ భారీ నిరసన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు సురేష్ కుమార్ షెట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి తదితర ముఖ్య నాయకులు హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్రం నుంచి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి నిరసనలో పాల్గొన్నారు.

నియోజకవర్గం నుంచి వందల సంఖ్యలో ఢిల్లీ చేరిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు

నారాయణఖేడ్ నియోజకవర్గం నుంచి సుమారు వందలకు పైగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఢిల్లీకి చేరుకుని ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఓటు చోరీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను నిర్ధారించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అనేది సామాన్య పౌరుడికి లభించిన అత్యంత శక్తివంతమైన హక్కు అని, ఆ హక్కును కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నినాదాల ద్వారా తమ నిరసనను వ్యక్తం చేశారు. 'ఓటు చోర్ -- మోదీ హటావో, భారత్ బచావో' అనే నినాదాలతో కూడిన బ్యానర్లను ప్రదర్శిస్తూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా తమ గళాన్ని వినిపించారు.

ఎన్నికల సంఘం స్వతంత్రంగా వ్యవహరించాలి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి పునాది ఓటు హక్కు అని, అటువంటి పవిత్రమైన హక్కును పరిరక్షించాల్సిన బాధ్యత కేంద్ర ఎన్నికల సంఘంపై ఉందని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో అనుమానాలు తలెత్తకుండా ఎన్నికల సంఘం స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు. అయితే ఎన్నికల సంఘం బీజేపీ ప్రభుత్వ ఒత్తిళ్లకు తలొగ్గి వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా, పారదర్శకంగా జరగాలంటే ఎన్నికల సంఘం ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తావులేకుండా తన రాజ్యాంగబద్ధమైన బాధ్యతలను నిర్వర్తించాలని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ విషయంలో కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ తన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని, ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం కల్పించే దిశగా తగిన చర్యలు తీసుకోవాలని, తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

ప్రజాస్వామ్య పరిరక్షణే కాంగ్రెస్ లక్ష్యం

ప్రజల ఓటు హక్కును కాపాడటం, రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించడం, ఎన్నికల వ్యవస్థలో పారదర్శకతను సాధించడం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య విలువలకు భంగం కలిగించే పరిణామాలపై కాంగ్రెస్ పార్టీ రాజీలేని పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. దేశ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉండాలని, ప్రతి ఓటుకు సమాన విలువ, ప్రతి ఓటరుకు సముచిత గౌరవం లభించాలని అన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, వివిధ జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేషన్ చైర్మన్లు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గం నుంచి తరలివెళ్లిన నాయకులు, కార్యకర్తలు కూడా ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమానికి తమ మద్దతు ప్రకటించారు.

మన్సాన్‌పల్లి సర్వే నంబర్ 189లో అసలేం జరుగుతోంది?

బడాబాబులకు ఒక న్యాయం.. పేద రైతులకు మరో న్యాయమా?

ఒకవైపు ప్రొహిబిటెడ్ లిస్ట్.. మరోవైపు నాలా కన్వర్షన్‌తో నిర్మాణాలెలా?

నాలుగేళ్లుగా కార్యాలయాల చుట్టూ రైతుల ప్రదక్షిణలు.. పరిష్కారం మాత్రం శూన్యం!


ప్రజాజ్యోతి

ానిపల్లిలో నిర్మాణాల దందా!

ర్ 189లో ఫామ్‌హౌస్.. - ఎకరం భూమిలో భారీ భవనాల పిల్లర్లు!

ా కన్వర్షన్, పంచాయతీ అనుమతులపై నిగ్గు తేల్చేదెప్పుడు?

- గతంలో నోటీసులకే పరిమితమైన చర్యలు..

- ఇప్పుడు కార్మదర్శ హెచ్చరికలతో సరిపెడతారా?

ప్రజా జ్యోతి బ్యూరో రిపోర్టర్ శేఖర్

ప్రజా జ్యోతి కొండాపూర్

కొండాపూర్ మండల పరిధిలోని మన్సాన్‌పల్లి గ్రామ సర్వే నంబర్ 189 భూముల వ్యవహారం వివాదాస్పదంగా మారుతోంది. ఈ సర్వే నంబర్‌లో కొందరు రైతుల భూములు ప్రొహిబిటెడ్ లిస్ట్‌లో ఉన్నాయని, వాటిని తొలగించేందుకు మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకున్నా తిరస్కరణకు గురవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఇదే సర్వే నంబర్‌లో నాలా కన్వర్షన్ జరిగిన భూమిలో నిర్మాణ పనులు కొనసాగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. దీంతో అసలు ఈ భూముల స్వరూపం ఏమిటి? రెవెన్యూ రికార్డుల్లో ఏం నమోదైంది? అన్న ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి.

ఒకే సర్వే నంబర్‌లో రెండు రకాల నిబంధనలా?

సర్వే నంబర్ 189లోని భూములు ప్రభుత్వ భూములా? అసైన్డ్ భూములా? లేక రైతుల పట్టా భూములా? అన్న అంశంపై స్పష్టత ఇవ్వాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఒకవేళ భూములు ప్రభుత్వానికి చెందినవైతే, వాటి స్వరూపం, హద్దులు, చట్టపరమైన స్థితిని స్పష్టంగా వెల్లడించాలని కోరుతున్నారు. అదే పట్టా భూములైతే సంబంధిత రైతుల హక్కులను గుర్తించి, నిబంధనల ప్రకారం ప్రొహిబిటెడ్ లిస్ట్ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ఒకే సర్వే నంబర్‌లో రైతుల భూములు నిషేధిత జాబితాలో ఉండగా, అదే పరిధిలో మరోచోట నిర్మాణాలు ఎలా కొనసాగుతున్నాయన్నది అధికారులే తేల్చాలి. భూముల వర్గీకరణ, నాలా కన్వర్షన్ అనుమతులు, నిర్మాణాలకు సంబంధించిన రికార్డులను బహిర్గతం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నాలుగేళ్లుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న రైతులు!

తమ భూములకు సంబంధించిన సమస్య పరిష్కారం కోసం రైతులు తహసీల్దార్ కార్యాలయంతో పాటు జిల్లా కలెక్టర్ కార్యాలయం చుట్టూ నాలుగేళ్లుగా తిరుగుతున్నా న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రొహిబిటెడ్ లిస్ట్ నుంచి తమ భూములను తొలగించాలని మీ సేవలో దరఖాస్తు చేసుకుంటే తిరస్కరణకు గల కారణాలను స్పష్టంగా తెలియజేయాలని కోరుతున్నారు.రైతుల దరఖాస్తులను తిరస్కరించే ముందు సంబంధిత పాత రెవెన్యూ రికార్డులు, పట్టాదారు పత్రాలు, అసైన్డ్ భూముల వివరాలు, సర్వే మ్యాప్‌లు సమగ్రంగా పరిశీలించారా? రైతులకు లోపాల గురించి తెలియజేశారా? దరఖాస్తులను తిరస్కరించడానికి చట్టపరమైన కారణాలేమిటి? అనే ప్రశ్నలకు సంబంధిత అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

ఒకవైపు ప్రొహిబిటెడ్ లిస్ట్.. మరోవైపు ఫామ్‌హౌస్ నిర్మాణాలా?


సర్వే నంబర్ 189లో సుమారు ఎకరం భూమిలో ఫామ్‌హౌస్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. పంచాయతీ అధికారులు హెచ్చరించినప్పటికీ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయనే ఆరోపణలపైనా విచారణ జరపాలని గ్రామస్తులు కోరుతున్నారు.నిర్మాణానికి అవసరమైన అనుమతులు ఉన్నాయా? నాలా కన్వర్షన్ ఉత్తర్వులు ఏ భూమికి వర్తిస్తున్నాయి? భూమిపై యాజమాన్య హక్కులు, ప్రభుత్వ నిషేధిత జాబితా వివరాలు పరిశీలించారా? అనే అంశాలపై రెవెన్యూ, పంచాయతీ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి వాస్తవాలను వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు..

బడాబాబులకు ఒక న్యాయం.. పేద రైతులకు మరో న్యాయమా?

భూముల విషయంలో నిబంధనలు అందరికీ సమానంగా అమలు కావాలి. రైతుల పట్టా భూములు చట్టపరంగా నిషేధిత జాబితాలో ఉంచబడి ఉంటే, వాటిని తొలగించేందుకు ఉన్న విధానాన్ని వివరించి అర్హులైన రైతులకు న్యాయం చేయాలి. అదే భూములు ప్రభుత్వ లేదా అసైన్డ్ భూములుగా నిర్ధారణ అయితే, వర్తించే చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవాలి. వ్యక్తుల హోదా, ఆర్థిక స్థితిని బట్టి కాకుండా రికార్డులు, చట్టాల ఆధారంగానే నిర్ణయాలు తీసుకోవాలని









గ్రామస్తులు స్పష్టం చేస్తున్నారు.

గ్రామస్తుల ప్రధాన డిమాండ్లు ఇవే!

- సర్వే నంబర్ 189పై సమగ్ర విచారణ జరపాలి. పాత రెవెన్యూ రికార్డులు, పట్టా పత్రాలు, అసైన్డ్ భూముల రికార్డులు పరిశీలించి భూముల వాస్తవ స్థితిని వెల్లడించాలి. - అర్హులైన రైతుల భూములు ప్రొహిబిటెడ్ లిస్ట్‌లో తప్పుగా నమోదై ఉంటే నిబంధనల ప్రకారం తొలగించాలి. - దరఖాస్తులు తిరస్కరించిన కారణాలను రైతులకు లిఖితపూర్వకంగా తెలియజేయాలి. నాలా కన్వర్షన్ ఉత్తర్వులు, నిర్మాణ అనుమతులు, భూమి హక్కులపై విచారణ జరపాలి. భూమి ప్రభుత్వ లేదా అసైన్డ్ భూమిగా తేలితే, చట్టప్రకారం అవసరమైన చర్యలు తీసుకొని అనుమతుల్లేని నిర్మాణాలను నిలిపివేయాలి.

జిల్లా కలెక్టర్ స్పందించాలి!

మన్సాన్‌పల్లి సర్వే నంబర్ 189 వివాదంపై సంగారెడ్డి జిల్లా కలెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ), సంబంధిత తహసీల్దార్ ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామస్తులు కోరుతున్నారు. రైతుల సమస్యను కేవలం కార్యాలయాల చుట్టూ తిప్పకుండా, క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి రికార్డుల ఆధారంగా తుది నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.సర్వే నంబర్ 189లోని భూముల వాస్తవ స్థితి ఏమిటి? రైతుల దరఖాస్తులు ఎందుకు తిరస్కరణకు గురవుతున్నాయి? నిర్మాణాలకు అనుమతులు ఎలా మంజూరయ్యాయి? ఈ ప్రశ్నలకు సంబంధిత అధికారులు స్పష్టమైన సమాధానం ఇచ్చి, అర్హులైన రైతులకు న్యాయం చేయాల్సిన అవసరం ఉంది.

ఖాజాపూర్ చౌరస్తా వద్ద రోడ్డుపై భారీ గుంత.. ప్రమాదాలకు ఆహ్వానం!

- వాహనదారులు, స్థానికులకు తప్పని ఇబ్బందులు

- ప్రమాదాలు జరగకముందే మరమ్మతులు చేపట్టాలని విజ్ఞప్తి

కల్హేర్, నవంబర్ 1, ప్రజాజ్యోతి:

కల్హేర్ మండలంలోని జెండా తండాకు వెళ్లే మార్గంలో ఖాజాపూర్ చౌరస్తా వద్ద రోడ్డుపై భారీ గుంత ఏర్పడి వాహనదారులకు ప్రమాదకరంగా మారింది. ఈ మార్గంలో నిత్యం రాకపోకలు సాగించే వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు గుంతను తప్పించుకునే క్రమంలో ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది.గుంత కారణంగా ప్రమాదాలు జరగకుండా స్థానికులు రాళ్లు ఏర్పాటు చేసి వాహనదారులను అప్రమత్తం చేస్తున్నారు. అయినప్పటికీ రాత్రి వేళల్లో గుంత కనిపించక ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టి, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.



ధర్మ పరిరక్షణే లక్ష్యం!

- మహాసంఘ రాష్ట్ర అధ్యక్షుడు సిద్దేశ్వరానందగిరి

- ఉజ్జయిని జగద్గురువు ఆశీర్వాదం పొందిన స్వామికి



జహీరాబాద్, నవంబర్ 01(ప్రజా జ్యోతి న్యూస్)

సనాతన హిందూ ధర్మం, భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కృషి చేస్తామని విశ్వహిందూ మహాసంఘ్ భారత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, మహా మండలేశ్వర్ డా సిద్ధేశ్వరా నందగిరి మహారాజ్ పేర్కొన్నారు. ఆదివారం ఝరాసంగం కేతకీ సంగమేశ్వర స్వామివారి క్షేత్ర సందర్శనకు విచ్చేసిన ఉజ్జయిని జగద్గురువు సిద్ధలింగ రాజదేశికేంద్ర శివాచార్య మహాస్వామి వారిని కలిసి సన్మానించి ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరితో మాట్లాడుతూ... దేవాలయాలు, ఆశ్రమాలు, మఠాలు,పీఠాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి సమన్వయంతో పనిచేస్తా మని, మఠాధిపతులు, పీఠాధిపతు లతో కలిసి ధార్మిక చైతన్యాన్ని బలోపేతం చేస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తా మని తెలిపారు.